# 'పది'లో సత్తా చాటిన గురుకులాలు

పరిగి, ఏప్రిల్ 30: పదవ తరగతి పరీక్షల్లో గురుకులాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. పరిగిలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలికల గురుకులం విద్యార్థినులు పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. గురుకులంలో 73 మంది విద్యార్థినులు పరీక్షలకు హాజరుకాగా అందరూ ఉత్తీర్ణులయ్యారు. వారిలో 9.7 జీపీఏ ముగ్గురు, 9.5 జీపీఏ ముగ్గురు, 9.3 జీపీఏ అయిదు మంది, 9.2 జీపీఏ 6 మంది, 9.0 జీపీఏ ఒకరు సాధించడం గమనార్హం. తుంకులగడ్డలోని టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్‌లో చదువుకున్న 75 మంది విద్యార్థులలో 66 మంది(88శాతం), మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలుర గురుకులంలో 70 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవగా 69 మంది (98.57శాతం), టీఎంఆర్ ఈఐఎస్‌లో 36 మందికిగాను 32 మంది (88.89 శాతం), టీటీడబ్ల్యూఆర్ఎస్ బాలికల గురు కులం 110 మంది విద్యార్థినులకుగాను 109 మంది(99.09శాతం) ఉత్తీర్ణులయ్యారు. పరిగి మండలం లోని 13 ఉన్నత పాఠశాలలకు సంబంధించి 64.08శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 618 మంది విద్యార్థుల్లో బాలికలు 329 మంది, బాలురు 289 మంది హాజరవగా 396 మంది ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణులైన వారిలో బాలికలు 199 మంది, బాలురు 137 మంది ఉన్నట్లు ఎంఈవో హరిశ్చంద్ర తెలిపారు.

**కొడంగల్:** పది పరీక్షల్లో గురుకుల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. మండల పరిధి లోని మొత్తం ఎనిమిది ప్రభుత్వ పాఠశాలల్లో 533 మంది విద్యార్థులు పరీక్ష లు రాయగా అం దులో 295 మంది విద్యార్థులు పాసై 57.2శాతం ఉత్తీర్ణత శాతాన్ని సాధించినట్లు ఎంఈవో రాంరెడ్డి తెలిపారు. ఎంజేపీ గురుకులంలో మొత్తంగా 100 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ట్రైబర్ వెల్ఫేర్ గురుకులంలో 97శాతం ఉత్తీర్ణత సాధించారు. జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో 155 మంది విద్యార్థినులు పరీక్ష రాయగా అందులో 113 మంది ఉత్తీర్ణత సాధించారు.

అదేవిధంగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 114 మంది విద్యార్థులు పరీక్ష రాయగా కేవలం 39మంది విద్యార్థులు మా త్రమే ఉత్తీర్ణులైయ్యారు. మండలంలోని పెద్దనంది గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 73.86శాతం ఉత్తీర్ణత సాధించారు. రావులపల్లి ఉన్నత పాఠశాలలో 50శాతం ఉత్తీర్ణత సాధించారు. కస్తూ ర్బా గాంధీ పాఠశాలలో మొత్తంగా 39మంది విద్యార్థినులు పరీక్ష రాయగా అందులో 31 మంది పాస్ అయ్యారు. కాగా మండల పరిధిలోని రుద్రారం పాఠశాలలో 57.89శాతం, అంగడి రైచూర్ పాఠశాలలో 44శాతం, హస్నాబాద్ పాఠశాలలో 43శాతం ఉత్తీర్ణత సాధించారు.



బొంరాస్‌పేట : వందశాతం ఉత్తీర్ణత సాధించిన బురాన్‌పూర్ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు

**బొంరాస్‌పేట:** బొంరాస్‌పేట మండలంలో 71.17 శాతం మంది, దుద్యాల మండలంలో 63.33 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బొంరాస్‌పేట మండలంలోని ఆరు ఉన్నత పాఠశాలల నుంచి 399 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 284 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. బురాన్‌పూర్ బాలికల గురుకుల పాఠశాలలో వందశాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. పాఠశాల నుంచి 75 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందరు పాసయ్యారు. బొంరాస్‌పేట ఉన్నత పాఠశాలలో 56 శాతం, చౌదర్‌పల్లిలో 58 శాతం, రేగడిమైలారంలో 33 శాతం, కేజీబీవీలో 79 శాతం, బొట్లవానితండా ఆశ్రమ పాఠశాలలో 86.57 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. దుద్యాల మండలంలోని మూడు ఉన్నత పాఠశాలల నుంచి 180 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 114 మంది విద్యార్థులు పాసయ్యారు. హకీంపేట ఉన్నత పాఠశాలలో 66.67 శాతం, దుద్యాలలో 74 శాతం, కుదురుమల్లలో 55.56 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.

**కులకచర్ల:** బండవెల్కిచర్ల బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు 93శాతం ఉత్తీర్ణులయ్యారు. 66 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 62 మంది విద్యార్థులు పాసయ్యారు. కులకచర్ల బాలికల ఉన్నత పాఠశాల 66శాతం, పుట్టపహాడ్ ఉన్నత పాఠశాల 68శాతం, కుస్మసముద్రం ఉన్నత పాఠశాల 74శాతం, ముజాహిద్‌పూర్ మాడల్ స్కూల్ 77శాతం, కులకచర్ల కేజీబీవీ పాఠశాల విద్యార్థులు 68శాతం, బండవెల్కిచర్ల ఎస్టీ ఆశ్రమ పాఠశాల 63శాతం, రాంపూర్ ఎస్టీ ఆశ్రమ పాఠశాల 66శాతం, కులకచర్ల కేవీఎం పాఠశాల 78శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని ఎంఈవో అబీబ్‌హమ్మద్ తెలిపారు. కులకచర్ల మండలంలో 811మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా అందులో 526మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని 64శాతం విద్యార్థులు మండలంలో ఉత్తీర్ణత శాతం సాధించినట్లు తెలిపారు.

**పెద్దేముల్:** మండలంలో 45% ఉత్తీర్ణత నమోదైనట్లు మండల ఇన్‌చార్జి ఎంఈవో వెంకటయ్య గౌడ్ తెలిపారు. మొత్తం 11 ఉన్నత పాఠశాలల్లో మొత్తం 506 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 228 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. తట్టేపల్లి ఉన్నత పాఠశాలలో 19 మందికి గానూ 13 మంది, అడికిచెర్లలో 15 మందికి గానూ 9 మంది, పెద్దేముల్ బాలుర ఉన్నత పాఠశాలలో 103 మందికి 57 మంది ఉత్తీర్ణులయ్యారు. ఉత్తీర్ణత శాతంలో తట్టేపల్లి మొదటి స్థానంలో ఉండగా ఇందూరు ఉర్దూ మీడియం చివరి స్థానంలో నిలిచిందన్నారు.

**దోమ:** పదవ తరగతి ఫలితాల్లో దోమ మండల విద్యార్థులు 59 శాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఈవో హరిశ్చందర్ తెలిపారు. మండల వ్యాప్తంగా 11 ఉన్నత పాఠశాలల్లో 510 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 302 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.గుండాల ఉన్నత పాఠశాల విద్యార్థులు 86 శాతం ఉత్తీర్ణత సాధించి మొదటి స్థానంలో నిలువగా, బడెంపల్లి, దోమ కేజీబీవి పాఠశాలలు రెండవ స్థానంలో నిలిచాయి.

## ■ వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన



పెద్దేముల్, ఏప్రిల్ 30 : బోనమ్మ అమ్మవారి ఆశీస్సులతో పాడిపంటలు సమృద్ధిగా పండాలని తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అన్నారు. మంగళవారం రుద్రారం గ్రామంలో తట్టేపల్లి పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన బోనమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన, దేవాలయ ప్రారంభోత్సవంలో పాల్గొని పూజలు చేశారు. ఆయన వెంట నాయకులు పి. లక్ష్మారెడ్డి, కరణం పురుషోత్తంరావు, సంపత్‌కుమార్, జడ్పీటీసీ ధారాసింగ్, పి.నారాయణరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, కె.గోపాల్, డీవై పెద్ద నర్సింహులు, కె.గోపాలకృష్ణ, ఎస్.నారాయణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, ఎస్.జితేందర్‌రెడ్డి, రవి శంకర్, డీవై చిన్న నర్సింహులు, గోపాల్ రెడ్డి, రవిగౌడ్, శోభమ్మ, సుమిత్ర, నర్సింహులు, రియాజ్, గెమ్యా నాయక్, సురేశ్, రఘుపతిరెడ్డి, నర్సింహులు, నారాయణ గౌడ్, రవినాయక్, వీరేశం, డీలర్ అంజన్న పాల్గొన్నారు.

## ■ ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన



తాండూరురూరల్, ఏప్రిల్ 30 : తాండూరు మండలం, జినుగుర్తి గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమానికి తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి హాజరై పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాలింగారెడ్డి, నాయకులు పందిగొట్టే రాములు, ఉత్తమ్‌చంద్ ముదిరాజ్, శ్రీనివాస్‌గౌడ్, శ్యామప్ప, ప్రవీణ్‌గౌడ్ పాల్గొన్నారు.

## ■ విజేతలకు బహుమతులు అందజేత



పెద్దేముల్, ఏప్రిల్ 30 : మండల పరిధిలోని తట్టేపల్లి గ్రామంలో మొగుల్‌చంద్ర గ్రూప్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 21 నుంచి తట్టేపల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. మంగళవారం విన్నర్‌గా జనతా మెడికల్ -ఏ తాండూరు టీమ్ నిలవగా, రన్నర్‌గా జనతా మెడికల్-బీ తాండూరు టీమ్ నిలిచింది. విన్నర్‌గా నిలిచిన టీమ్‌కు రూ.50 వేల నగదును ట్రోఫీ, రన్నర్‌గా నిలిచిన టీమ్‌కు రూ.25వేల నగదు ట్రోఫీని తట్టేపల్లి పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ ఎం.ప్రభు కుమార్‌తోపాటు అతిథులు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ అంజయ్య, మల్లేశం, చాంద్‌పాషా, సత్యమూర్తి, టోర్నమెంట్ ఆర్గనైజర్లు సలీం, నగేశ్, నవీన్, మైను, మల్లి, పండరి, మధుకర్, కలీం, ఈశ్వర్, అప్సర్, కరుణాకర్, ముబారక్ ఫాసీ, రాజు, ఏసు పాల్గొన్నారు.

### గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు
# పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ

వికారాబాద్, ఏప్రిల్ 30: గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం జూన్‌లో నిర్వ హించే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష కు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి ఉన్నతాధికారులతో కలిసి జిల్లాల అదనపు కలెక్టర్లు, అదనపు ఎస్పీలు, రీజినల్ కోఆర్డినేటర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ పరీక్షకు సంబంధించి చేపట్టాల్సిన విధి విధానాలను అధికారులకు సూచించారు. అనంతరం పోలీస్, రెవెన్యూ అధికారులతో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 6500 మంది అభ్యర్థులు పరీక్ష రాసేందుకు వీలుగా 17 పరీక్షా కేంద్రాలను గుర్తించినట్లు తెలిపారు. వికారాబాద్ లో 9, తాండూరులో 5, పరిగిలో 3 కేంద్రాల్లో పరీక్షల నిర్వహణకు అన్ని వసతులతో సిద్ధం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పూర్తి పోలీసు బందోబస్తు మధ్య పరీక్ష నిర్వహణ చేపట్టాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు ఎస్పీ రవీందర్‌రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి అమరేందర్ కృష్ణ, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశం పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలి: కలెక్టర్


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సి.నారాయణరెడ్డి , సమావేశానికి హాజరైన ఎన్నికల అధికారులు

వికారాబాద్, ఏప్రిల్ 30 : ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులందరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకోవాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులందరూ పోస్టల్ బ్యాలట్‌పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.

నియోజకవర్గం సంబంధించిన అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఓటు వేసే సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తు ఫారం-12డీ ద్వారా వివరాలు ఇవ్వాలని సూచించారు. ఎన్నికల విధుల సర్టిఫికెట్ ఇవ్వాలని, పోస్టల్ బ్యాలెట్ ప్రిపరేషన్ చేపడుతామని చెప్పారు.

సమావేశంలో ట్రైనీ కలెక్టర్ ఉమాహారతి, కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు, మాస్టర్ ట్రైనర్ వీరకాంతం సంబంధిత అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి


వికారాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన మల్టీజోన్ -2 ఐజీపీ సుధీర్‌బాబు

వికారాబాద్, ఏప్రిల్ 30: పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు కృషి చేయాలని మల్టీజోన్-2 ఐజీపీ జి. సుధీర్‌బాబు తెలిపారు. మంగళవారం వికారాబాద్ జిల్లాలోని వికారాబాద్ టౌన్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ముందుగా జిల్లా పోలీస్ కార్యాలయానికి రాగా, జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి ఐజీపీకి స్వాగతం పలికారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణపై తీసుకోవాల్సిన చర్యలు, పాటించాల్సిన నియమ నిబంధనలపైన చర్చించారు. వికారాబాద్ టౌన్ పోలీస్ అధికారులు సిబ్బందితో మాట్లాడుతూ అక్రమ మద్యం, అక్రమ డబ్బు రవాణా పైన ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా చూడాలని ఆదేశించారు. వారి వెంట వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, వికారాబాద్ టౌన్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు మేడే సెలవు


వికారాబాద్, ఏప్రిల్ 30 : మే డే సందర్భంగా మే 1న కార్మికులకు సెలవు ప్రకటించినట్లు కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్ రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వికారాబాద్ జిల్లాలో ఉన్న దుకాణాలు, సంస్థలు, ఫ్యాక్టరీలలో పనిచేస్తున్న కార్మికులకు మే 1వ తేదీన వేతనంతో కూడిన సెలవును మంజూరు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## మృతదేహం లభ్యం

తాండూరురూరల్, ఏప్రిల్ 30: గుర్తుతెలియని మహిళ మృతదేహం (40) లభ్యమైనట్లు తాండూరు మండలం, కరణ్‌కోట ఎస్సై విఠల్‌రెడ్డి మంగళవారం తెలిపారు. మం డల పరిధిలోని చంద్రవంచ వాగులో మహిళ మృతదేహం ఉన్నట్లు వచ్చిన సమాచారం మేరకు ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించగా, వాగు లోని నీటిలో మహిళ మృతదేహాన్ని గుర్తిం చినట్లు తెలిపారు. మృతురాలి శరీ రంపై ఎర్రని చీర ఉందని పేర్కొన్నారు. ఈ మేర కు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# బీఆర్ఎస్ గెలుపు ఖాయం

### ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే యాదయ్య


మాదారం గ్రామంలో ఓటర్లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యాదయ్య

నవాబుపేట, ఏప్రిల్ 30 : ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే యాదయ్య ఇంటింటికీ ప్రచార కార్యక్రమాన్ని మండలంలోని పలు గ్రామాల్లో జోరుగా నిర్వహిస్తున్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కద్చర్ల, మాదారం గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ ఎలుబడిలో జరిగిన సీసీ రోడ్లు, మిషన్ భగీరథ నీళ్లు, తదితర అభివృద్ధి పనులను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. కారు గుర్తుకు ఓటు వేసి బీసీ బిడ్డ కాసానిని భారీ మెజార్టీతో గెలించాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో గంటల తరబడి విద్యుత్ సరఫరాను కట్ చేస్తూ ప్రజలకు కష్టాలను తీసుకువచ్చిన కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించాలని సూచించారు. బండారి శ్రీనివాస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ చైర్మన్ బండారి వెంకటేశ్ మీనాపల్లి కలాన్‌లో యువకులతో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నాగిరెడ్డి, పీఏసీఎస్ రాంరెడ్డి, వ్యవసాయ కమిటీ మాజీ చైర్మన్ ప్రశాంత్‌గౌడ్, యూత్ నాయకులు రాజశేఖర్‌రెడ్డి, రవికాంత్, తెలుగు రాఘవేందర్ ముదిరాజ్, కుమార్ పాల్గొన్నారు.

# బీజేపీ, కాంగ్రెస్‌లతో ఒరిగేదేమీ లేదు

యాలాల, ఏప్రిల్ 30: బీజేపీ, కాంగ్రెస్‌లతో మేలు చేకూరదని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. మంగళ వారం మండల పరిధిలోని జుంటుపల్లి, లక్ష్మీనారాయణపూర్‌లలో స్ట్రీట్ కార్నర్ సమావేశాల్లో పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డితో కలిసి పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే కష్టాలను కొని తెచ్చుకున్నట్లేనన్నారు. బీఆర్ఎస్ సబ్బండ వర్గాలకు పెద్దపీట వేసిందని గుర్తించాలన్నారు.



ప్రజలకు అభివాదం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

# జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా శ్రీనివాస్‌రెడ్డి


జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన సున్నం శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్‌కుమార్

వికారాబాద్, ఏప్రిల్ 30 : జిల్లా కోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా వచ్చిన డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డికి మంగళవారం జిల్లా కోర్టులో న్యాయవాదులు స్వాగతం పలికారు. అనంతరం ఆయనను బార్ అసోసియేషన్ అధ్యక్షులు, సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్ కుమార్, ఉపాధ్యక్షుడు సయ్యద్‌కయ్యూమ్, సభ్యులు జనార్దన్, రమేశ్‌నాయక్, రాజు, వసుందర, సాయి, కమాల్ రెడ్డి, బి నారాయణ, శ్రీనివాసరావు బి శంకరయ్య, బాలయ్య, నాగరాజు , రమేశ్‌గౌడ్ , రాము, వెంకటేశ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులను ఓడించాలి


కార్మికులతో బీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.కృష్ణయ్య

వికారాబాద్, ఏప్రిల్ 30 : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల్ని ఓడించాలని బీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూమోళ్ల కృష్ణయ్య కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా వికారాబాద్ పట్టణంలోని మెడికల్ అండ్ హెల్త్ ఔట్ సోర్సింగ్ కార్మికులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పెన్నిధి, బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కార్మిక వర్గాన్ని కోరారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పోరాడి సాధించుకున్న కార్మిక, భవన నిర్మాణ చట్టాలను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు కార్మిక ఉద్యోగులకు అనేక హామీలు ఇచ్చిందని, నాలుగు నెలలు గడుస్తున్నా ఒక్క హామీనీ అమలు చేయలేదని మండిపడ్డారు. కార్యక్రమంలో నాయకులు సురేశ్, కృష్ణ, అంజన్న, బాలమణి, యాదమ్మ, మధు పాల్గొన్నారు.

# 'కాసాని' ని గెలిపించుకుందాం


ఎబ్బనూరు గ్రామంలో...


ధర్మాపూర్ గ్రామంలో..


ధారూరు మండల కేంద్రంలో...

ధారూరు, ఏప్రిల్ 30: బీఆర్ఎస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆదేశానుసారం మంగళవారం ధారూరు మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ధర్మాపూర్, ఏబ్బనూరు, తదితర గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ పార్టీ ధారూరు మండల నాయకులు ప్రచారం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, రాములు, అంజయ్య, చంద్రమౌళి, గోవింద్ రాజ్‌గౌడ్, వెంకటయ్య, లక్ష్మయ్య, చిన్నయ్యగౌడ్, బాలూనాయక్, వెంకట్‌రాంరెడ్డి, అంజయ్య, సదానందం, చెన్నయ్యగౌడ్ పాల్గొన్నారు.

# పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని ఓడిస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకట్‌రాములు

వికారాబాద్, ఏప్రిల్ 30 : పేదలపై మోయలేని భారాన్ని మోపుతూ దేశంలో ధరలు పెంచిన పార్టీ బీజేపీ అని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు వెంకట్‌రాములు అన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని క్లబ్ ఫంక్షన్ హాల్‌లో సీపీఎం ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బీజేపీని గద్దె దించేందుకు సీపీఎం కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో 17 ఎంపీ స్థానాలు ఉండగా, అందులో 16 స్థానాల్లో బీజేపీని ఓడిస్తామని తెలిపారు. భువనగిరి ఎంపీ స్థానంలో పోటీ చేస్తున్న సీపీఎం అభ్యర్థి మహమ్మద్ జహంగీర్‌కు మద్దతిస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయ కు లు ఆర్.మహిపాల్, నాయకులు రామ కృష్ణ, చంద్రయ్య, వెంకటయ్య, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16k to 18k, ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640258899, 9640468899
NT-311845-AII
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.